


**సలీం**

"త్వరగా రావాలి" ఎల్లప్ప చేతిలో డబ్బు ఉంచుతో అన్నాను

అతని ఓకన్ను యాంత్రికంగా డబ్బుని లెక్క పెట్టడంలో మునిగి ఉంటే. రెండో కన్ను 'నా కెందుకు లెమ్మంటో' నిర్లిప్తంగా ఎటో చూస్తోంది

ఎల్లప్పకూ నాకూ—నాకూ ఈ లాడ్జికి ఉన్న సంబంధం దాదాపు ఇరవయ్యేళ్ళది

నేను ఆఫీస్ పనిమీద నెలకోసారయినా ఆదోని రావడం ఎంత అనివార్యమో-నారాక ఎల్లప్పకు తెల్పిపోవడం అంత అనివార్యం ఎల్లా తెలుస్తుందో మరి-నేను వచ్చి కొన్ని క్షణాలైనా కాకముందే నన్ను వెదుక్కుంటో వచ్చేస్తాడు

సన్నగా- గాలికొడితే ఎగిరిపోయేట్టు ఉంటాడు ఎలప్ప. తమాషాగా ఉండే మెల్ల కన్ను- మొహం నిండా అల్లుకున్న స్ఫోటకపు మచ్చలూ-అసహ్యమైన నలుపూ

కానీ ఎల్లప్ప నమ్మకమైన వ్యక్తి-సక్రమమైన మార్గంలో వెళ్ళే, వాళ్ళ విషయం నాకు తెలీదుగానీ చటవిరుద్ధమో, అక్రమమో అయిన పనులుచేసే వాళ్ళకు కావల్సింది "నమ్మకమైన" వ్యక్తులే

"రాత్రికి తోడు కావాలా సార్ కొత్త సరుకుంది".

ఎల్లప్ప డబ్బుని చొక్కా జేబులో పెట్టుకుంటో చాలా యధాలాపంగా అడిగాడు

ఇన్నేళ్ళ పరిచయమున్నా ఈ విషయం అడిగేటపుడు మాత్రం ఎల్లప్ప తన బిజినెస్ ట్రిక్స్‌ని మర్చిపోడు.

చాలా తగ్గు స్వరంతో "కొత్తసరుకు" అనే పదాన్ని ఒత్తి పలుకుతో చెప్తాడు అలా అన్నప్పుడలా "అది నిజం నమ్మమన్నటు చూస్తుంది మంచి కన్ను" "ఈ పాపం నాకు దేనికి లెమ్మంటో" ఏ గోడవైపుకో తిరిగి పోతుంది మెల్లకన్ను.

మనం కొద్దిగా ఉత్సాహం చూపామా విశేషణాల పట్టీ చదివేస్తాడు పిల్ల వెన్నముద్దలానో జున్నుముక్కలానో ఉంటుందంటాడు పదహారేళ్ళకన్నా పది సెకన్లయినా ఎక్కువ వయసు ఉండదని అంటాడు. ఆ ఎత్తుపల్లాల ముందు రతీదేవి, రంభా ఊర్వశులు చిత్తుకావల్సిందేనంటో పందెం కడతాడు చివరికెలాగయితేనేం ఒప్పించి డబ్బుదాకా వచ్చేటప్పటికి దాని నిలకడ మీదా—పెరిగే ధరలమీదా అందుకునే

ఆనందమూ అయిన ఖర్చుల నిష్పత్తులతో సహా మాట్లాడి మీ చేత ఓకే అన్పించేస్తాడు

ఎల్లప్ప యెన్నుకున్న ఈ ఉద్యోగం జీవనదిలాంటిది రాజులూ రాజ్యాలూ మారినా—వేషభాషలూ పరిస్థితులూ మారినా- జీవన విధానంలో గణనాత్మకమైన మార్పులొచ్చినా, అప్పటికీ ఇప్పటికీ మారనిది నరాల ఆకలి

'సార్-పిల్చుకురానా' పట్టువదలని విక్రమార్కుడిలా ఎలప్ప....

"ఈరోజు వద్దులే ఎల్లప్పా ఆఫీస్ పని కొంత మిగిలిపోయింది".

ఆ మొహంలో నిరాశ కన్పించింది లేదా అలా అని భ్రమపడి ఉంటాను

ఎల్లప్ప మొహంలో భావాలు చదవడం చాలాకష్టం రెండు కళ్ళు రెండు రకాల భాష్యాలు చెప్తాయి మొహంలో మరో భావం

లాంటిదేదో కన్పిస్తుంది. ఈ మూడింటినీ సమన్వయ పరిస్తేనే గాని సరియైన అవగాహనకు రాలేం

మరికొద్దిసేపు నిశ్శబ్దంగా నిలబడ్డాడు ఎల్లప్ప— నన్నెలా కన్‌విన్స్ చేయాలా అని ఆలోచించి ఉంటాడు. బహుశా జవాబు తట్టి ఉండదు నిశ్శబ్దంగా బైటికెళ్ళిపోయాడు

లేచి తలుపు గడియ పెట్టేసి— ఫాన్ ఫుల్ స్పీడులో పెట్టి బెడ్‌మీద పడుకున్నా

అనాయసంగానే ఆ అమ్మాయి గుర్తొచ్చింది. మొట్టమొదటిసారి ఓ సంవత్సరం క్రితం అనుకుంటా చూశాను అదీ ఆక్షణమే

విశాలమైన పెడల్పాటి కళ్ళూ-ఏ చిత్రకారుడో అప్రమత్తతతో గీసిన అందమైన రేఖల్లాంటి పెదాలు-గొప్ప వైణికుని వ్రేలి

కొసల నుంచి జాలువారే సమ్మోహన రాగం లాంటి ఆ చిర్నవ్వు

ఈ మధ్య ఆదోనికి క్యాంప్ కొచ్చే ప్రతిసారీ నాకా అమ్మాయి గుర్తొస్తోంది.


ఫెళఫెళ లాడ్తున్న కొత్త కరెన్సీ నోట్‌లా....మాసిపోయిన బట్టల్లోనే ఇంతందంగా ఉంటే—సరియైన బట్టల్లో ఇంకెంత అందంగా ఉంటుందో.... ఊహూ-బట్టల్లోనే ఇంతందంగా ఉంటే—బట్టలేకుండా...

తలుపుమీద చేస్తున్న శబ్దం ఆలోచనల్ని నొక్కేసింది లేచి వెళ్ళి తలుపు తీసాను ఎల్లప్ప-లోపలికి వచ్చి, తలుపు దగ్గరకంటా వేసి కుర్చీ ముందుకూ జరిపి. దానిమీద ఉంచాడు బాటిల్ చిప్స్ పొట్లం విప్పదీసి కాగితం మీద పేపర్ బరువుంచాడు ఫ్యాన్ గాలికి ఎగిరిపోకుండా—గ్లాస్ కడిగి ముందుంచాడు.

'తోడు లేకుండా త్రాగడం మొదటిసారిగా చూస్తున్నాసార్' నేలమీద చతికిలబడుతో అన్నాడు ఎల్లప్ప

నీవున్నావుగా తోడు' అన్నాను గ్లాసులోకి

**మాక్‌డోవెల్ విస్కీ కొద్దికొద్దిగా తన ప్రభావం చూపిస్తోంది మత్తుగా... హాయిగా.... ఆ పిల్ల ఈ విస్కీకన్నా మత్తుగా ఉంటుందనుకుంటా.... నా టేస్ట్స్ అన్నీ ఒకేచోట కుప్పగా పోసినట్లు...ఆల్చిప్పల్లా అందమైన కళ్ళూ—ఇరవయికి ఖచ్చితంగా తక్కువైన వయసు-గుచ్చుకునేలా వక్షం.**



విస్కీ ఒంపుకుంటో నాకు సోడాలూ–ఐస్ క్యూబులూ ఇష్టం ఉండదు

"ఎన్ని రోజులుంటారార్"

"ఏం" అన్నట్లుగా చూశాను కొద్దిగా సిప్ చేస్తో–

"ఆ పిల్ల.... రేపు పిల్చుకు వస్తాను"

"వ్యాపారం నేర్పిన ఎల్లప్ప అంత త్వరగా వదిలిపెట్టడని తెల్సు.

మాక్‌డోవెల్ విస్కీ కొద్ది కొద్దిగా తన ప్రతాపం చూపిస్తోంది. మత్తుగా...హాయిగా.. ఆ పిల్ల ఈ విస్కీ కన్నా మత్తుగా ఉంటుం దనుకుంటా....నా టేస్ట్ అన్నీ ఒకేచోట కుప్పగా పోసినట్లు....ఆల్చిప్పల్లా అందమైన కళ్ళు–ఆరవయికి ఖచ్చితంగా తక్కువైన వయసు–గుచ్చుకునేలా వక్షం....

ఎల్లప్ప మీద కోపం చిరాకూ కల్గాయి.

"నేనొప్పిన అమ్మాయి విషయం ఏం చేశావ్" అసహనంగా అరచినంత పనిచేశాను

"ఎవరూ–ఆ పెద్దకళ్ళ అమ్మాయిని చెప్తుం టారు–అదేనా....దాన్నుంచ తెగ–ఆదెవత్తోకాని నా ప్రాణం తీస్తుంది సార్–ఎల్లా ఉంటుందో చెప్తే నా కెల్లా తెలుస్తుంది ? ఓ రోజు చూపిం చండి ఇట్టే లాక్కొచ్చేస్తాను."

ఏదీ ? అంత సమయం దొరికితేనా ? క్షణంలో కన్పించి.... చూపుల్లో గ్రుచ్చుకొని–మరుక్షణం మాయమైపోతుంది. అందుకే ననుకుంటా అంతాకర్షణ.

పక్క నెవరినయినా అడుగుదామంటే పరువు అడ్డొస్తుంది. నా ఖరీదైన బట్టలు–హోదా అడ్డొస్తాయి–నలభై పైబడిన నా వయసు అడ్డొస్తుంది.

"అవన్నీ నాకు తెలీదు–చాలా ఏళ్ళనించి ఈ వూర్లో ఉంటున్నావు బిజినెస్ చేస్తున్నావు-నీకు తెలీని పిల్ల ఎవరుంటుంది. ఆమెను తెస్తే నీ మామూలు ఫీజు కాకుండా అదనంగా వం దిస్తాను." అన్నాను ఖాళీ గ్లాస్‌లోకి విస్కీ ఒంపుకుంటో–

'ఎగిరి సూర్యుడ్ని ముట్టుకుంటే లక్ష రూపాయలిస్తాను' అన్న పందెం విన్నట్లు వెర్రిగా చూశాడు ఎల్లప్ప

"ఏం పిల్లలో సార్–చిన్న షట్టినోళ్ళు తోటకూర కాడల్లా ఎదిగి రెండో రోజుకే పైట లేసేస్తున్నారు–ఎవరనిచెప్పను ? కనీసం పేరైనా తెలీదాయె" నాకు సహాయపడలేక పోతున్నందుకు నొచ్చుకుంటో ఎల్లప్ప అందులో తనకు వంద దక్కదన్న బాధే ఎక్కువ ఉండి ఉంటుంది.

"భోజనం పైకే పంపమని చెప్పు–వెళ్ళు" ఎల్లప్ప అసమర్థత మీది కోపంఅంతా చూపిస్తో అన్నాను.

ఎల్లప్పకు తెలుసు–ఏ సమయంలో ఏ మందు వాడాలో మెల్లిగా లేచి బైటికెళ్ళి పోయాడు

'బ్లడీ ఫెలో'–తిట్టుకున్నాను. ఆదోనిలోని నాల్గు బ్రోతల్ కంపెనీల్లో పేర్లున్నాయి ఎల్లప్పకు కొత్తగా బ్రోకర్ ఉద్యోగం చేపట్టే వాళ్ళందరికీ గురువు లాంటివాడు. మనిషి ఎంత వికృతంగా, మొరటుగా కన్పిస్తాడో–ప్రవర్తన కూడ అలాంటిదే అంటారు.

"పాతివ్రత్యం–పవిత్రతా" బీజాక్షరాలుగా వల్లించే ఆడవాళ్ళను సైతం లొంగదీసి వ్యభి చారం లోకి దింపటంలో ఎల్లప్పది అందె వేసిన చేయి.

కొత్త పిల్లల్ని కొనటం. అమ్మటం లాంటి వ్యాపారాలు కూడా చేస్తుంటాడని వినికిడి—నేనెప్పుడూ అతని బిజినెస్ వ్యవహారాల్లో తల దూర్చలేదు. అతను నా బిజినెస్ వ్యవహారాల్లో ఎప్పుడూ ఆసక్తి చూపించలేదు కాబట్టి—

ఆడవాళ్ళపాలిట రాక్షసుడంటారు ఎల్లప్పని. కాని నాలాంటి వాళ్ళ పాలిట మాత్రం చాలా అవసరమైన వ్యక్తి....

గ్లాస్ విండోమీద బల్లి పురుగుల కోసం కాచుకుని కూచుంది....

నేను కావాలనుకున్నది పొందకుండా ఇన్నేళ్ళ జీవితంలో ఎప్పుడూ నిద్రపోలేదు.

అతి జాగ్రత్తగా బల్లి పురుగువైపుకు కదుల్తోంది.

సగం మూతబడే కళ్ళతో గ్లాస్‌విండోవైపు ఆసక్తిగా చూస్తున్నా .... ఆ అమ్మాయిని పొందకుండా జీవితం వ్యర్థం ...

బల్లి పురుగుని ఒక్క వుదుటున నోట కరచుకొంది....

• • •

ఆంధ్రా కేఫ్‌దాటాక ఆకస్మాత్తుగా ఆగిపోయాయి కాళ్లు—ఎన్నోఏళ్ళ తరబడి వెతుకుతున్న వస్తువు కన్పించినట్లుగా మంత్రించినట్లు ఆగిపోయాయి.

అంచులు చిరిగిన పావడా—పెద్దపూలున్న పరికిణీ—ఈజిప్షియన్—గ్రీకు శిల్పాలకుండే శరీర సౌష్టవం....

బడ్డీ దగ్గర నిలబడి ఎల్లప్పతో మాట్లాడుతోంది.... మొదట ఆశ్చర్యపోయాను. ఎల్లప్పకి పిల్ల తెలుసా అని. తర్వాత రక్తనాళాల్లోకి అమృతం పాకుతున్నంత హాయిగా ఫీల్ అయినాను....ఎన్నాళ్ళ కోరికో తీరబోతున్నందుకు.

పక్కన కొల్లీగ్స్‌ని చూసి ఎల్లప్పను పిలవకుండా ఆగిపోయాను ఎలాగూ తనెవరో తెల్పిందిగా—రాత్రికి ఏకంగా రూంకే పిలిపించుకోవచ్చు. టెలిగ్రాఫ్ ఆఫీస్‌కెళ్ళి మరో రోజు వుండిపోవాల్సి వస్తోందని మా హెడ్ ఆఫీసికి టెలిగ్రాం ఇచ్చాను.

మామూలుకంటె ముందుగానే రూం కెళ్ళిపోయాను.

ఆ అమ్మాయి కళ్ళముందు కదులాడ్తోంది.... రాళ్ళను ఢీకొంటూపారే కొండనీరు గుర్తుకొస్తుంది ఆమెను తల్చుకుంటె—

ఎల్లప్పకిటువంటి పనులు వెన్నతో పెట్టిన విద్య లొంగని ఆడదాన్ని బెండుముక్కలా వంచేయగలడు


తన సర్వీసులో ఎంతమంది కన్నెపిల్లల్ని ఈ వృత్తిలోకి దింపేడో అదో పెద్ద అడ్వెంచర్‌లా చెప్తాడు ఎల్లప్ప

"నన్ను రాక్షసుడినంటో తిట్టింది సార్ ఒకతి" మురిసిపోతో చెప్తాడు అదో బిరుదైనట్లు—

ఓ సారెవరో అమ్మాయి సీసాతో తల పగులకొట్టిందిట .... కుట్లుపడ్డాయిట - నుదురు చూపిస్తూ.... పొగరు మోతు గుంటల్ని లొంగదీశాను ఇదో లెక్కా....నాల్గు రోజులు కూడూ నీళ్ళు ఇవ్వటం మానేస్తేసరి—కాళ్ళ బేరానికొస్తారు" తల ఎగురవేస్తూ చెప్తాడు....

ఎలాగూ ఈ అమ్మాయి ఎల్లప్పకు తెల్సినదే కాబట్టి అంత కష్టపడాల్సిన అవసరం రాదనుకుంటా

స్నానం పూర్తిచేసి టేబిల్‌ఫాన్ ముందు ఛెయిర్ వేసుకుకూచున్నా....చాలా హాయిగా చల్లగా ఉంది. లోపల చాలా వేడిగా కోరిక బుసకొడుతోంది






**దేవుడు**

'శివుడు' అనే మాటకు లెక్కలమాస్టారు ఇలా అర్థం చెప్పారు

"కేంద్రం అనే బిందువు ఒకచోటలేని వృత్తం దేవుడు. దేవుడికి చుట్టుకొలతకూడా లేదు"

—కె ఎస్ వి మల్లిఖార్జునరావు (కాకినాడ)

జోడీ

"సార్" ఎల్లప్ప తలుపుకొడ్తున్నాడు మెల్లిగా

ఒక్క వుదుటునవెళ్ళి తలుపు తీశాను

"నీ కోసమే చూస్తున్నా - త్వరగా రా లోపలికి

తలుపువేసివచ్చి నిలబడ్డాడు

"ఆ అమ్మాయిని చూశానీరోజు"

"చూస్తే ఏం ప్రయోజనంసార్—అదెవత్తో తెలిస్తేకదా పని జరిగేది" అన్నాడు—లాభం లేదు—నీ వంద నాకు ప్రాప్తంకాదన్నట్లు

"నీకు తెలుసాపిల్ల

"నాకు తెలుసా ?

"అదే—ఈ రోజు సాయంత్రం ఆంధ్రా కేఫ్ పక్కన నీతో మాట్లాడుతూ నిలబడింది చూశావా పెద్ద పూల పరికిణీ—ఎర్ర బార్డర్ పావడా...."

గుర్తొచ్చిందా అన్నట్లు చూశాను ఎల్లప్ప వైపు

ఎల్లప్పలో నేనెప్పుడూచూడని మార్పు కొద్దిగా వణుకుతున్నాడు పెదవులు అదురుతున్నాయి

మంచికన్ను మొదట తడికేరి—ఎండిన బుగ్గల్ని తడుపుతోంది.

"ఎల్లప్పా—ఒంట్లో బాగోలేదా" ఇంత మంచి సమయంలో కన్నీళ్ళు బాధలూ....ఛ్ఛ—చిరాకు నాకు.

ఎల్లప్ప నిశ్శబ్దంగా వెనుదిరిగి పిలుస్తున్నా పట్టించుకోకుండా బైటికెళ్ళిపోయాడు.

రాస్కెల్—వీడికెంత పొగరు ?

రాత్రంతా నిద్రకోసం పోరాటం....ఎల్లప్ప మీద కసిగా, కోపంగా ఉంది. వాడికేవో



## అర్థాలు

అది ఇంగ్లీషు కాను.

వెంకటేకి ఇంగ్లీషువాడు మాష్టారు చెప్పే ప్రతి మాటకీ అర్థాలు అడుగుతున్నాడు మాష్టారుకి చిరాకేసింది.

"గెట వుట్ !" అన్నారు మాష్టారు కోపంగా.

'అంటే ఏమిటండీ !' వినయంగా అడిగాడు వెంకట్.

—ఎమ్. వెంకటేశ్వరరావు (ఆదింట)

కష్టాలూ-కన్నీళ్ళూ ఉంటే వాటిని నా ఎదురుగా ఒలకబోయడం దేనికి ? డర్టీక్రీచర్ ....నా ఆనందాన్ని పాడుచేశాడు ఈ సారి కన్పిస్తే తన్నాలన్నంత ఆవేశం నాలో....

ఉదయంకూడ ఎల్లప్పగాలేదు

ఇంక అక్కడ ఉండాల్సిన అవసరం ఏమీ కన్పించలేదు రూంబాయ్‌ని పిలిచి సామాను బస్‌స్టాండు వరకూ మోసుకురమ్మన్నాను బస్‌స్టాండ్ లాడ్జికి దగ్గరగా ఉంటుంది.

మలుపు తిరుగుతున్నప్పుడు ఆ అమ్మాయిని రోడ్డుమీద నడిచనడిగా నడుస్తోంచూశాను. అదే రంగు పావడా-వఓణ్ని కప్పుతూ-పూల పరికిణీ....

ఎల్లప్పను చంపేయాలన్నంత కోపం—రాత్రి అలావెళ్ళిపోయినందుకు

ఆ అమ్మాయి తెలుసంట్రా నీకు" అన్నాను సామానుమోస్తున్న కుర్రాడితో—వాడూ చూశాడు దూరంగావెళుతున్న ఆ అమ్మాయిని.

"ఎందుకు తెలీదు సార్—ఆపిల్ల ఎలప్ప కూతురు" అన్నాడు ఇంటర్వ్యూలో ప్రశ్నకు తకీమని జవాబు చెప్పినప్పుడు కలిగే ఆనందంతో పొంగుతూ.

ఒక్కసారిగా—గుండె కొట్టుకోవడం—మెదడు పనిచేయటం—శ్వాస ఆడటం-అన్నీ ఆగిపోయినట్లనిపించింది

ఎల్లప్ప కింత అందమైన కూతురుందా ? ఇంపాసిబుల్. ఎల్లప్ప ఇరవయ్యేళ్ళనించీ తెల్సు నాకు—అతనికి పెళ్ళేకాలేదు... దూరపుబంధువనుకోటానికి కూడ వీల్లేదు. ఎప్పుడడిగినా "నాకెవరూ లేరు సార్—చిన్నప్పుడే అమ్మానాన్న పోయారు ఆ తర్వాత ఎలా బ్రతుకి ద్దానో మీలాంటోళ్ళు వినలేరు సార్—ఆదంతా రోడ్డుకు అంకితమైన బతుకు" అనే ఎల్లప్పకు కూతురా !

"నీకెవరు చెప్పార్రా" అన్నాను ఆందోళన వ్యక్తంకాకుండా....

"మా ఇంటిదగ్గరే సార్ వాళ్ళిల్లు—వసంతా టాకీస్‌దాటి కొంతదూరంపోయాక సారాకొట్టులేదూ—దానికి మూడుగుడిశెలవతలే వాళ్ళిల్లు

ఆలోచిస్తూ నడుస్తున్నా—అదే నిజమైతే ఎల్లప్ప నొచ్చుకొనివుంటాడు.

బస్టాండ్‌లో లగేజ్ పెట్టి ఆ అబ్బాయిని అక్కడేవుండమని చెప్పి వసంతా టాకీస్‌వైపు బయల్దేరాను.

వసంతా టాకీస్, సారాకొట్టు దాటాక.... అల్లుకున్నట్లు గుడిశెలు.... ఒకటి, రెండు, మూడు అంటూ లెక్కపెడ్తూ ఎల్లప్ప ఇల్లు కనుక్కోడానికి అవి ఓక్రమంలో లేవు.

అటుగావస్తున్న ఓ అబ్బాయి నడిగాను

"ఇదే" వంటో వాపక్కనేవున్న ఇల్లు చూపించాడు..........మరీ గుడిశెలా లేదు. పైన పెంకులుకాకుండా ఆకులుకప్పిన చక్కటి ఇంటిలావుంది బైట వసారా—

లోపలికివెళ్ళి తలుపుతడుతూ పిలిచాను.

అదే అమ్మాయి—ఆ పెద్ద పెద్ద కళ్ళ అమ్మాయి—తలుపు కొద్దిగా తెరచి ఆజాగాలోంచి ఆశ్చర్యంగా కళ్ళింకా పెద్దవిచేసుకొని చూస్తోంది.

"ఎల్లప్ప లేడా"

"లేడు—ఇంకో గంటఆగితే కూటకొస్తాడు" ఇంకా కుతూహలంగా చూస్తోనే వుంది నావైపు.

ఏం మాట్లాడాలో తెలీలేదు

"ఏమన్నా పనా" కళ్ళు చక్రాల్లాతిప్పుతూ అడిగింది.

"ఏంలేదని" చెప్పి వెనక్కితిరిగాను అలా తిరిగేటప్పుడు చూశాను గోడమీది ఫోటోవైపు.

ఆ పెద్ద కళ్ళు - ఆ ఒంపుల్లా—ఏమన్న విశ్వాసాన్ని తిమలో ఇముడ్చుకోగల ఔదార్యం కురిపిస్తో .... ఆ చిర్నవ్వు........ జ్ఞాపకాల పొరల్లో—ఎక్కడో—ఏదో మూల.... ఆ చిర్నవ్వు..........

ఒక్కసారిగా ఆ అమ్మాయివైపు తిరిగాను

తలుపునొకచేత్తో పట్టుకుని విస్మయంగా చూస్తోంది నావైపు

"ఆ ఫోటో........" ఆగిపోయాను. మాట రావడంలేదు

"ఆ ఫోటో మా అమ్మది నేను పుట్టినపుడే చనిపోయిందట."


ఇంకో క్షణంకూడ అక్కడ వుండలేదు నేను—పరుగులాంటి నడక.... ఆ ఫోటోనించి దూరంగా—భయంతో పారిపోతున్నట్లు.... నడక.... నన్ను వెంటాడుతూ—నా వెనకే ఆ చిర్నవ్వు.... ఇరవై ఏళ్ళనాడు మొట్టమొదటి సారి ఆ చిర్నవ్వు వింటూ—ఆమె కౌగిట్లో కాలాన్ని కరిగించాను.

ఆమె కమల

'మొదటి బోణీ మీదే సార్' అంటే రెండొందలిచ్చి ఓరాత్రికి కొన్న కమల—

తనకీవని ఇష్టంలేదంటూ వెక్కివెక్కి ఏడుస్తుంటే.... నేను ఖర్చుచేసినడబ్బుకు ప్రతిఫలం ఆశిస్తో అన్నీ అబద్ధాలే చెప్పాను.

ఎల్లప్ప పనిచేసే కంపెనీలో ఓబజారు స్త్రీకి పుట్టిపెరిగిన కమల తనకూ పెళ్ళి చేసుకోవాలనుందంటే మనసులో నవ్వుకున్నా పైకి "నేను పెళ్ళిచేసుకుంటానన్నాను"



భర్తకు తప్పమరొకరికి శరీరాన్నివ్వలేనంటే "ఈ క్షణంనుంచీ నేనే నీ భర్తన"ని ప్రమాణము చేశాను

చివరికి బలవంతం— రభసా లేకుండా అతి మృదువుగా కమల లొంగిపోయిందా రోజు.

స్త్రీ కొత్త కాకున్నా నాకా రాత్రి అన్నీ కొత్త—వింత అనుభూతుల్నిచ్చింది కమల.

ఆ రోజుల్లో ఆదోని వెళ్ళినప్పుడల్లా ఎక్కువగా కమలే నన్నుండేది తనక్కావాలంటే ఎప్పుడూ ఓ రూపాయైనా అడగని కమలని పిలిపించుకోవడంలో డబ్బు ఆదా అవుతుందని సంబరపడుతూండేవాడిని.

ఓ రోజు తనూ నాతో వచ్చేస్తానంటూ పేచీ పెట్టింది

"నేనిక్కడ క్షణం ఉండలేను ఆ ఎల్లప్ప ఎవడి దగ్గరకో పొమ్మంటాడు లేకపోతే తిండి పెట్టనంటాడు- దూడ౦డి—బెల్టుతో ఎల్లా కొట్టాడో"—ఒంటిమీద స్పష్టంగా కన్పిస్తున్న వాతలు చూపించింది.

ఆ రాత్రి గుండెలమీద తల ఉంచి "నన్నీ నరకం లోంచి తీసి కెళ్ళరూ" అంటూ కన్నీళ్ళతో ప్రాధేయపడింది

"చిన్నప్పటి నుంచీ అమ్మ తన పక్కన కూచోపెట్టుకుని చెప్తూ ఉండేది నేను తనలా కాకూడదని.... పెళ్ళి చేసుకుని హాయిగా కాపురం చేయాలనీ.... అందుకోసం తానెంత కష్టమైనా భరిస్తాననేది ఏమైనా చేస్తాననేది చివరికి ఏమి చేయకుండానే ఐన్నాంటరిదాన్నిచేసి చనిపోయింది"

ఆ రాత్రంతా కమల ఎన్నో విషయాలు చెప్తూనే ఉంది. వాళ్ళమ్మ రోగాల్తోనె చచ్చిపోయిందిట తనీ వృత్తి చేయకూడదని చివరి కోర్కగా కోరిందిట

"మా అమ్మ కోర్కె తీర్చడానికి ఒకే ఒక ఆధారం మీరు. నన్నన్యాయం చేయరుగా" తన వెడల్పాటి కళ్ళలోంచి నీరు ఉబుకుతుంటే ఎన్నిసార్లు చెప్పిందో....

కొన్నాళ్ళు ఎల్లప్పకు నెలనెలా కొంత డబ్బిచ్చేవాడిని. కమల ఖర్చులకోసం

ఆ తర్వాత అనవసరం అన్పించింది. నిరంతరం వెరైటీ కోరే నా మనసుకు కమల పాతబడిపోయింది

ఒకటి రెండుసార్లు ఎల్లప్ప కమల విషయం చెప్పేవాడు" అది మీతో తప్పితే ఎవ్వరి దగ్గరకూ పోనంటుంది సార్. కొట్టినా తిట్టినా సహిస్తుంది చంపేసినా ఒప్పుకుంటానంటుంది సార్ కానీ వేరే వ్యక్తి ముఖం చూడనంటుంది. అలువంటిదాన్ని ఎప్పుడూ చూళ్ళేదు సార్—" అంటూ

నేను చిరాకుపడేవాడిని.... గట్టిగా చెప్పానో సారి కమల విషయం ఎత్తవద్దని

పాప పుట్టాక—కమల ఆత్మహత్య చేసుకుందని తెల్సినపుడు.... కొన్ని క్షణాలు బాధపడాను. నేను జీవితంలో బాధపడిన అతికొద్ది క్షణాల్లో—ఆ క్షణాలు కొన్ని.

"వాళ్ళమ్మ కోర్కె తీర్చింది సార్—జీవితంలో ఒకర్నే నమ్ముకుంది" అంటూ ఆమెను పొగిడే ఎల్లప్ప నించీ కొన్నాళ్ళు తప్పించుకునే ప్రయత్నాలూ చేశాను. ఆమె జ్ఞాపకాల్ని బలవంతంగా విదిలించుకున్నాను

సుఖపడటానికే జీవితం అని నమ్మేనాకు కమలను పూర్తిగా మర్చిపోవడానికి ఎక్కువ కాలంపట్టలేదు

మరలా ఇపుడు—ఆ జ్ఞాపకాలు.... తరుముతుంటే ....

బస్‌లో స్థిమితంగా కూచోలేకపోతున్నా బస్ కదిలి—ఆదోని నుంచి కొన్ని పదుల మైళ్ళు దాటాక—మనసు కొంచెం స్థిమితపడింది.

కానీ ఆ సంఘటన నాలో పెద్ద మార్పేమీ తీసుకురాలేదు. సినిమాల్లోలా—కథల్లోలా ఆమెను నా కూతురంటూ చదివించి—పెళ్ళి చేయించలేను. డిగ్రీ చదువుతున్న నాకూతురూ ఆమె భవిష్యత్తూ—సంఘంలో నా పలుకుబడీ-గౌరవం.... ప్రాక్టికల్‌గా ఆలోచించడానికి అలవాటుపడ్డ నా మనసూ.... ఇవన్నీ గుర్తొచ్చి ఏవీ జరగనట్లే ప్రవర్తిస్తున్నాను.

ఆదోని కెళ్ళే ప్రతిసారీ ఎల్లప్ప కలవకున్నా నా "హాబీలు" నిరాటంకంగా సాగిపోతున్నాయి డబ్బు బలగం ఉంది నా "ఫీల్డు"లో సహాయపడటానికి దేశంలో ఆ విషయంలో కొరతలేదు.

ఎటొచ్చి నాలో ఒకే ఒక మార్పొచ్చింది. ఎల్లప్ప అందరూ అనుకునేట్లు రాక్షసుడు కాదనీ—అతనిలో మానవత్వం మా మూలకన్నా కొద్దిగా ఎక్కువేనని నమ్మటం ప్రారంభించాను.... ఇలా నమ్మటం వల్ల నాకేమీ నష్టం కలిపించలేదుకాబట్టి.





### విద్యా దానం

తెలుగు మాష్టారు అడిగిన ప్రశ్నలు వేటికీ ప్రసాదు సమాధానం చెప్పలేదు

"మాష్టారికి కోపం వచ్చింది నువు రామరాను మొద్దబ్బాయిలా తయారవుతున్నావు కారణ ఏమిటి?" అడిగారు

"దానాలన్నింటిలోకి విద్యాదానం గొప్పదని మీరేగా చెప్పారు. మీరు చెప్పినట్టే చేశాను చివరకేం మిగల్లా...." అన్నాడు ప్రసాద్.

-యు. యు. ఉదయకుమార్ (ఎమ్మిగనూరు)

## దృష్టి

